

# పరాజిత


ఆదివిష్ణు

మూడు నాలుగు సంవత్సరాల క్రిందటి మాట! బి.కాం పాసయ్యి ఉద్యోగంలో అడుగుపెట్టిన మొదటి రోజులు! వరలక్ష్మి పెళ్ళికి వెళ్ళాను. వరలక్ష్మి మావయ్య పెద్దకూతురు. మావయ్య ఇంట్లో పెళ్ళి జరగడం వరంతోనే ప్రారంభమయింది. అందుచేతనే చాలా ఘనంగా పెళ్ళి చేశాడు మావయ్య. ఎలా లేదన్నా పట్టి పెళ్ళి నిమిత్తమే పదివేలు ఖర్చయి ఉంటాయి.

మావయ్య స్థితిపరుడు. పొగాకు వ్యాపారంలో బాగా సంపాయించాడు. ఇద్దరంటే ఇద్దరే కూతుళ్ళు. పెద్దమ్మాయి వరం, రెండవ అమ్మాయి పార్వతి. మావయ్యకి యిూ ఇద్దరూ రెండు కళ్ళు. అతి గారాబంగా పెంచాడు.

పెళ్ళయిపోయింది. నాన్నా, అమ్మా, మావయ్య, అత్తయ్య మొదలైన పెద్దవాళ్ళంతా తీరుబడిగా కూర్చొని లోకాభిరామాయణం మొదలుపెట్టారు. వరలక్ష్మి భర్త సుగుణాలదగ్గర్నుంచి పార్వతి పెళ్ళి విషయం వరకూ సాగింది. ఇక నాన్న అన్నారు పార్వతిక్కూడా మూడు ముళ్ళూ వేయించరాదాని. మావయ్య పార్వతివైపు ముసిముసిగా నవ్వుతూ చూశారు. పార్వతి సిగ్గుతో కుంచించుకు పోయింది. చెంగున లేడిలా లేచి పారి పోయింది. మావయ్య నాతో అన్నాడు — "ఒరేయ్ రాజూ! పార్వతి గడుగ్గాయి. నిన్ను మూడు చెరువుల నీళ్ళు తాగించేయగలదు. ఎలా అదుపులో పెట్టుకుంటావో ఏమో!" చెప్పొద్దూ నాకూ చచ్చేటంత సిగ్గు పుట్టుకొచ్చింది. దానికి తోడు పెద్దవాళ్ళంతా నాముందే పళ్ళికిలించి నవ్వేశారు.

పార్వతినే చేసుకోవాలని నాకుంది. పార్వతి అందంగా ఉంటుంది. నాకన్నా అందంగానే ఉంటుందంటారు. నాకు సరైన జోడనికూడా అంటారు. చిన్నప్పట్నుంచీ పార్వతంటే నాకు వల్లమాలిన సిగ్గు. ఏమాటా ఆమె ముందు అనేవాణ్ణిగాను. పెద్దవాళ్ళు మా యిద్దరికీ ఎంత చనువు నేర్పినా— అంతా వృథా అయిపోయింది. ఆమెకి కాస్త దూరంగానే తిరుగుతూండేవాణ్ణి. మావయ్య యింకా ఛలోక్తులు విసురుతూనే ఉన్నాడు. సిగ్గుతో అక్కణ్ణుంచి వెళ్ళిపోయాను.



రాత్రి చాలా పొద్దుపోయి యింటికొచ్చాను అందరి భోజనాలూ అయిపోయాయి. నిద్రకి ఉపక్రమించడం కూడా జరిగింది వరం వాళ్లకి పాన్పు వెయ్యటానికి ఏర్పాటుల్లో ఉన్నారు కొందరు పెద్ద ముత్తయిదువలు భోజనం కావాలని ఎవ ర్నడగను ? అమ్మ హడావిడి యింతా అంతా గాదు అంతా తనచేతులమీదనే నడుస్తున్నట్టు వ్యవహ రిస్తోంది తెలిసినవాళ్ళున్నా—వాళ్లనడగాలనిపించలేదు నాకు మొదట్నుంచీ కాస్త మొహమాటమ్మన్నానే చెప్పాలి నా కడుపులో రైళ్ళు పరుగెడుతున్నాయి అమ్మ సరదాలో మునిగిపోయి నన్ను మరచిపోయి నందుకు ఎంతైనా కోపం వచ్చింది ఇంక శరణ్యం హోటలు భోజనమే ననిపించింది కదల బోయాను నాన్న నా అవస్థ గమనించారు కాబోలు భోంచేశావాని అడిగారు లేదని తలూపాను ఆయనే చెప్పారు 'అందరూ హడావిడిలో ఉన్నారుగాని పార్వతి నడుగు వడ్డిస్తుంది అయినా యింత లేటుగా రమ్మని ఎవరు చెప్పారోయ్ నీకు'—అని కాస్త విసుక్కొని వెళ్లిపోయారు పార్వతిని వడ్డించ మని అడగాలనిపించలేదు హోటలుకే వెడదామను కున్నాను

"రా బావా! వడ్డిస్తా" అంది పార్వతి గుమ్మం దగ్గిర వయ్యారంగా నిలబడి. ఆమెవైపు చూశాను మాటాడకుండా!

"హయ్యో రాము! వడ్డిస్తా రమ్మంటే అలా బొమ్మలాగా చూస్తావేం ? త్వరగా రా!" వెళ్లాను ఆమె వడ్డించింది నేను భోంచేస్తుండగా మాటల్లో దిగింది

"వరమక్కయ్య మొగు డెలా ఉంటాడు బావా?"

"ఊఁ"

"నీ కెలా ఉన్నాడో చెప్పు ?" అంది కళ్ళు మిటకరిస్తూ

"సరిగ్గా చూళ్లేదు"

"కాదే! . నువ్వు చూళ్లేదంటే నమ్ముతా ననుకున్నావా ?—నీకంటె బాగానే ఉంటాడు"

"కావచ్చు."

"వచ్చేమిటి మధ్య అంతే—మా వరం అదృష్ట వంతురాలు బావా! చక్కటి భర్తని సంపా యించుకుంది"

"అవును" మంచినీళ్లు తాగుతూ అన్నాను

"ఆయన కెంత ఆస్తి ఉందో తెలుసా ?"

"తెలియదు"

"నీ కసలేం తెలియదు" విసుక్కుంది పార్వతి

"పోని నువ్వు చెప్పరాదూ!"

"ఆయన పేరుపొందిన పెద్ద క్రిమినల్ లాయరు చిన్నవయస్సులోనే మంచిపేరు సంపా యించాడు దాదాపు వందెకరాల పొలముందిట చక్కటి మేడ, చిన్న కారు—అన్ని హంగులూ ఉన్నాయ్ మా వరం అదృష్టవంతురాలు గాక మరే మవుతుంది ?" నెయ్యిని పరధ్యానంగా వడ్డిస్తూ అంది పార్వతి

"నీళ్లమాదిరి నెయ్యిని పోస్తున్నావ్ చాల్లే యింక" హెచ్చరించాను

"పర్వాలేదు అంతా కలుపుకో"

భోజనం ముగించి చేతులు కడుక్కొన్నాను బయట కెళ్లబోతూండగా పార్వతి కిల్లీ అందించింది తీసుకుని వచ్చేశాను

## సుందరంఇంట్లో పార్వతి కనిపించేసరికి అతడు నిశ్చేష్టుడయ్యాడు.

## కాని ఆతరువాత అతడు తెలుసుకున్న గాథ

నిద్రపోటానికి నడుం వాల్చాను కళ్ళు మూసు కొన్నాను కాని నిద్ర రాలేదు పార్వతిమీద ఆలో చనలు యింకా పోలేదు!—పార్వతికి లోలోపల ఏవో కోరిక లుంటాయ్ లేకపోతే వాళ్లక్కయ్య భర్త గురించి, అతని హోదా గురించి యింత యిదిగా ఎందుకు చెప్తుతుంది ? బహుశా పార్వతిగూడా అటువంటి హోదాగలవాణ్ణే కోరుతుందేమో ? ఛ ఏమిటీ ఆలోచన! నేను పుట్టిందగ్గ ర్నుంచీ అంతా అంటున్నారాయె పార్వతికి నేనే భర్తనని ఆ రాత్రి సరిగ్గా నిద్ర పట్టిందికాదు

ఆ తర్వాతరోజు అందరం కలిసి కనకదుర్గ గుడికి వెళ్లాం ముందు నూతనదంపతులు కొందరి పెద్దలతోబాటు మెట్లెక్కుతున్నారు వెనగ్గా నేనూ పార్వతి వస్తున్నాం పార్వతి ఏవో విషయాలు చెపుతుంది వాళ్ల కాలేజి గురించి, కొంత రత్నాయిలగురించి, తన ప్రతిభ గురించి, తన మిత్రురాళ్లగురించి, ఆతర్వాత నా కథల పైన వాళ్లకున్న అభిప్రాయాలూ వగైరా వగైరా ఎన్నో చెపుతుంది విని ఊఁ కొట్టడం మాత్రం నావంతయింది

దారి మధ్యలో మాట మార్చింది పార్వతి తగ్గు స్థాయిలో అంది వినీ వినపడనట్టు—

"మన పెళ్లివిషయం కదిపారు విన్నావుగా ?"

"ఊఁ"

"చిన్నప్పట్నుంచీ అనుకునేవారట నువ్వూ నేనూ—"

"అవును" ఆమె అంత చనువుతీసుకోడం నాకు ఒకవిధంగా సంతోషమైనా దాన్ని ప్రకటించటం యిష్టంలేకపోయింది.

"అయితే బావా!" ఆమె ఆగిపోయింది

"ఊఁ అయితే ?" అడిగాను.

"నీకు నేనంటే యిష్టమేనా ?"

ఇంత నిర్మొగమాటంగా, నిర్భయంగా అడిగి నందుకు ఆశ్చర్యపోయాను

"చెప్పు బావా ?"

"పార్వతీ నువ్వు నిజంగా గడుగ్గాయివే సుమా!" అనేశాను తర్వాత నవ్వేశాను

"నాకు కావాల్సింది జవాబు బావా ?" సీరి యస్‌గా అడిగింది

పార్వతి ముందు నేను ఆడపిల్లనైపోయాను

"పెద్దాళ్ల యిష్టాన్ని కాదనలేను పార్వతీ!"

"అంటే నీ అభిప్రాయం, నన్ను చేసుకోవాలనే గదూ!" సిగ్గువిడిచి అడిగినట్టనిపించింది

"అవును అది సరే గాని నీకింత చనువు ఎవరు నేర్పారు ?"

"కాని బావా! నీ అభిప్రాయం మార్చుకోటం మంచిది అసలే లేతహృదయం నీది ఏమైనా జరిగితే ఓర్చుకోలేవు" అంది ముసిముసిగా నవ్వుతూ.

నా నెత్తిని పిడుగు పడినట్టయింది!—అంత లోనే సర్దిపెట్టుకున్నాను నవ్వులాటకి, సరదాకి, నన్ను ఏడిపించటానికి అందేమోనని

ఇద్దరం మౌనంగా మెట్లెక్కి ఆలయం చేరు కున్నాం గుడిగంటలతోపాటు పార్వతిమాట నా చెవుల్లో రింగుమంటూనే ఉంది నవ్వేసి వూరు కున్నాను

నా శెలవు అయిపోయింది తిరిగి వెళ్లిపోటానికి పెట్టె బేడా సర్దుకుంటున్నాను అమ్మావాళ్ళు రెండు రోజులుండి వస్తామన్నారు మావయ్యకి చెప్పాను వెడుతున్నానని పార్వతి కనుపించలేదు వెళ్ళదా మంటె తీరా రిక్షా ఎక్కబోయేముందు పార్వతి అవతలి గదిలోకి వెళ్లినట్టు గమనించాను రిక్షా దిగి గబగబా ఆ గదిలోకి నడిచాను పార్వతిముందు నిలబడ్డాను

"వెళ్లిపోతున్నావటగా ?" అంది జడ అల్లు కుంటూ

"అవును అది చెబుదామనే వచ్చాను పార్వతి టైంగూడా ఆట్టే లేదు వస్తాను మరి" అని గబగబా వాగేశాను

"ఒక్క నిమిషం!" అంటూ జడని వయ్యా రంగా వదిలేసి బీరువా దగ్గరికి వెళ్లింది ఏదో పుస్తకం తీసింది దాన్లోని కవరు నాచేతి కిచ్చింది "ఇది రైల్లో కూర్చున్నతరువాత చదువుకో బావా! ఈమధ్యలో విప్పకు ఎప్పుడైనా వీలు చిక్కితే, వ్రాయాలనిపిస్తే ఒక ఉత్తరంముక్క వ్రాయి సంతోషిస్తా" అంది

నేను నవ్వుకుంటూ వచ్చేశాను రిక్షా ఎక్కాను స్టేషన్లో దిగాను రైలు కదిలింది! పార్వతి నా కళ్ల ముందు మెదిలింది ఆమె యిచ్చిన కవరు చించాను చదవడం మొదలెట్టాను

"బావా!

నీకు ఎన్నాళ్లనుంచో చెపుదామనుకుని దాచి పెట్టుకున్న విషయం యిప్పుడు వ్రాయక తప్ప లేదు అంత్యనిష్ఠూరం కంటె ఆదినిష్ఠూరం మంచిదన్నారు వ్యక్తిగా చలామణి అవుతున్నా మంటే మనకి కొన్ని అభిరుచులూ, ఆశయాలూ ఉంటాయి ఎంత దాచిపెట్టుకున్నా దాగవు పైగా దాచుకోవాలని ప్రయత్నించడంవల్ల ప్రయోజనం లేకపోగా ప్రమాదం జరుగుతుంది అసలు విష యాన్ని మరిచి ఏవేవో వ్రాస్తున్నా

నీకూ నాకూ పెళ్లిచెయ్యాలని మనవాళ్లంతా అనుకుంటున్నారు ఇది నీకూ నాకూ తెలుసు కాని యీ పెళ్లి జరిగితే మనం దంపతులుగా సుఖ పడటం కల్ల బావా! ఆశ్చర్యపడకు

నాకు కొన్ని అభిరుచు లున్నాయి [illegible]ంగా బ్రతకాలి, కారుల్లో తిరగాలి, మేడల్లో ఉండాలి లాంటి కోరికలుండటం నిజంగా నీ దురదృష్టం. నీ గుమాస్తాగిరి నాకు తృప్తి నివ్వదు—నీకూ నాకూ

(58-వ పేజీ చూడండి)



## పూర్వు విూ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, ఇతర వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేనయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోకట్లా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

**Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City**


# పరాజిత

(9-వ పేజీ తరువాయి)

తీరని వ్యథ తప్ప కోపం తెచ్చుకోకు ఆగ్రహం చేసుకోటానికి ప్రయత్నించు

ఈ సందర్భంలోనే మరొక విషయం మనవి చెయ్యక తప్పదు విశ్వం నా క్లాసుమేటు బాగా డబ్బూ దస్కం ఉన్నవాడు నేనంటే ప్రాణాలు పెడతాడు అతన్ని ప్రేమించాను నాకున్న కోరికలు అతనివల్ల సఫలమౌతాయనే నమ్మకం నాకుంది పెద్దవాళ్లు మా పెళ్లికి ఒప్పుకోకపోయినా అతన్ని నేను పెళ్లిచేసుకోడం తథ్యం ఈ ఉత్తరం చదివిం తర్వాత నాతో తప్పులేదని నువ్వు అంటావ్ నీ మనస్సుకి కష్టం కలిగిస్తే క్షంతవ్యురాలిని మళ్లీ మనపెళ్లి ప్రసక్తి మన మధ్య రాకూడదని ఆశిస్తా

—పార్వతి "

ఉత్తరం చదివిం తర్వాత కాసేపు పిచ్చివాణ్ణిగా తయారయాను పార్వతిని చంపేద్దామన్నంత కోపం వచ్చింది పార్వతి నాముందుంటే నిజంగా అంతపనీ జరిగిపోయేదేమో! చెప్పలేను. కాని—కాస్త స్థిమితంగా ఆలోచించినమీదట ఇదంతా నా అజ్ఞానమే అవుతుం దనిపించింది అసలు మరి—పార్వతిని దండించటానికి నా కెవరిచ్చారు అధికారం ?

పార్వతిమీద విపరీతమైన జాలి పుట్టుకొచ్చింది. పిచ్చిపిల్ల ! ఈ విషయాలన్నీ నాముందు చెప్పటానికి భయపడి ఉత్తరంద్వారా చెప్పుకుంది. పార్వతి నన్ను కాదన్నందుకు చింతించలేదు పార్వతి అన్నట్టు మా పెళ్లి జరిగితే సుఖం ఉండదు జీవితాంతం ఆమెను ఏడిపించాల్సి ఉంటుంది అటువంటప్పుడు మా పెళ్లి జరక్కపోడమే మంచిది. పార్వతి దూరం ఆలోచించింది

మనసారా పార్వతిని అభినందించాను ఏవతి అభిరుచులు వాళ్ళ యిలా పెళ్లికాకముందే వెళ్లడించుకొంటే ఇద్దరికీ శ్రేయస్కరమవుతుంది. మంచిపని చేసింది పార్వతి

ఇంటి కొచ్చేసింతర్వాత పార్వతికి ఉత్తరం వ్రాశాను నువ్వు నీ యిష్టప్రకారమే పెళ్లి చేసుకోమనీ, అంత నిర్మొగమాటంగా నీ కోరికలు వెళ్లడించుకున్నందుకు అభినందిస్తున్నాననీ వ్రాశాను ఈ ఉత్తరం చూచి ఎంత మురిసిపోతుందో పార్వతి

అమ్మా నాన్నా వచ్చారు వచ్చీ రావడంతోనే పార్వతిమీద విరుచుకుపడ్డారు

"ఎంత యిద్దైతే మాత్రం మరీ అంత ఆరిందాలాగా పదిమందిలో రావుని చేసుకోను, నాకు యిష్టంలేదు అంటుంది" అన్నారు నాన్న

"అలా అని పూరుకొంటే వర్వాలేదు ఎవర్నో విశ్వంట, వాడ్నితప్ప మరొకర్ని చేసుకోదట—హవ్వ—ఒక పెళ్ళికాని ఆడపిల్ల అనవలసిన మాటలేనా యివి ! ఇంత గారాం నేర్పినందుకు వాడ్నే అనాలి రామరామ సిగ్గూ బిడియం లేకుండా అనేసిందిగదా, అలాంటిది మనవాళ్ని చేసుకొని మాత్రం ఏం సుఖంలే" అమ్మ వంత పాడింది.




రీటా కేశసమస్యలను తీర్చు

అతి త్వరలో

ఉదుర్లను అలవరచుటయే గాక, మనోహరమైన నిరుపాటి వల్లని శిరోజములను పెంపొందించును. తీవిలో చేర్చిన ఔషధి వంద వల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరవకుండగను రీటా కాపాడగలదు.

రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలో గాని కలిపి నిత్యం వాడండి తప్పకుండా మీ కేశములు వల్లబడతాయి, దీనిని మీరు వాడి మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.

రీటా

అందమైన కేశ సంపదకు

పీటో కంపెనీ,
మద్రాసు-1

"ఆపిల్ల చేసుకోపోతే ఏది వీడు పెళ్ళి కాదా ఏమిటి ? ఆ పిల్లొక్కర్తేనా లోకంలో ?"

ఇలా సాగుతుంది పార్వతిమీద వర్షం పిల్లనలు పార్వతిని అర్థంచేసుకోలేదు నేను కలుగజేసు కున్నాను.

"నాన్నా ! పార్వతి నేమీ అనకండి నిజం చెప్పింది అందుకు సంతోషించాలి"

"పళ్ళేపోయ్— నిర్వాహకం ! ఎల్లాగయితేనేం చెవక తొప్పొయుందిగదాని ఆపిల్ల మిడిసిపాటు చూస్తే ఎంతవరకు సాగుతుందో నేనూ చూస్తా !" నాన్నకి కోపం వచ్చింది

"అసలు మా అన్నయ్యకి కోపం రాదు వచ్చిం దంటే ఒకపట్టాన పోదు ఇదిగాని ఆ విశ్వంగాణ్ణి చేసుకుందంటే ఇహ దాని తిప్పలు దేవుడెరుగు అస్తిలో చిల్లిగవ్వ దక్కనివ్వడు అన్నయ్య పైగా యింటిగడప తొక్కడానిక్కూడా నోచుకోదు" అంది అమ్మ

"ఆ ... ఆ రాతేదో దేవుడు ఆ పిల్లకి రాసి పెట్టాడు నాకంతా తెలుసు" అన్నారు నాన్న

నా మాటకి విలువ యివ్వరు అసలు వినిపించు కోరు నేనెంత చెప్పినా వృథాయే ఈ పెద్ద వాళ్ళ మూర్ఖానికి పార్వతి మనసు గాయపడి ఉండవచ్చు

—ఇది జరిగిన సంవత్సరానికి పార్వతి విశ్వాన్ని దైవ సాన్నిధ్యాన పెళ్ళిచేసుకుంది అందర్నీ ఎదురాడి చేసుకుంది పార్వతి దేనికైనా తెగించిం దన్నారు మావయ్య ఆమె పెళ్ళినాడే అన్నాడుట 'నీకూ నాకూ ఏట్టి సంబంధమూ ఉండదు ఇకనుంచి నువ్వు నా కూతురు కావనుకుంటాను నీకు తండ్రి లేడనేమాట గుర్తుంచుకో'—అని ఏది ఏమైనా పార్వతి విశ్వాన్ని పెళ్ళిచేసుకుంది

పార్వతిని అందరూ దూషించారు అన్నీ విడిచే సిన ఆడదన్నారు ఇందరి మనస్సులు కష్టపెట్టిన పార్వతి ఏం సుఖపడుతుంది ?—కాని నేను ఆమెను మనసారా అభినందించాను ఎవరేమన్నా తన భావి జీవితాన్ని, తన కోరికలను చంపుకోలేక పోయింది పార్వతి

ఈ మధ్యకాలంలో నా గురించి చెప్పుకోవాలంటే యిది చాలు రాజ్యంలో పెళ్ళయింది సంసారం సాఫీగా సాగిపోతోంది ఆఫీసు వ్యవహారాల్లో పలుకు బడి సంపాయించుకున్నాను నియమాన్ని అనుస రించి అన్ని పనులూ చేసయ్యాను అందరిచేతా అవుననిపించుకొన్నాను

కాని మావయ్య పరిస్థితి విడ్డూరంగా తయా రయింది ఆయనకు ఆత్మాభిమానం ప్రాణం లాటిది ఇంతకుముందు పదిమందిలో చెప్పాలను కున్నాడు నేనే పార్వతికి తగిన భర్తనని, నాతో ఆమె పెళ్ళి జరగడం ఖాయమనీ ఇప్పు డిదంతా తారుమారయింది పరాయికులంవాణ్ణి చేసుకుని ఆయన పరువు కాస్తా గంగపాలుచేసింది పార్వతి పార్వతి పెళ్ళినాడుగూడా అన్నాడుట; 'రావుని చేసుకోనన్నావ్ అలాగే కానివ్వు కాని పరాయికులం వాడితో నీ పెళ్ళి సహించను నీకు కావాలిస్తే అతనికంటే ఘనుణ్ణి మన కులంలోనే మరొక డితో నీ పెళ్ళి చేయిస్తా ! నన్ను అవమానపరచకు పార్వతీ' — అని అయినా పార్వతి వినలేదు

మావయ్య ఆత్మాభిమానం దెబ్బతింది కోపంతో వణికిపోయాడు "ఏ చేతులతో నిన్ను గారాంగా పెంచానో ఆ చేతులే నిన్నిప్పుడు వెళ్ళిపొమ్మం టున్నాయ్ తిరిగి యీ యింట్లో నీకు స్థానం ఉండదు పార్వతీ" అని కన్నీళ్ళతోనే కసురుకున్నాడు ఈ తిరస్కరణ పార్వతికి చీమకుట్టినట్టయినా లేదు

అత్తయ్య యీ తండ్రీ కూతుళ్ళ సంఘర్ష ణతో మానసికంగా కుమిలిపోయింది పార్వతి అత్తవారింటికి వెళ్ళిపోయింతర్వాత మంచం పట్టింది అంత గారాంగా పెరిగిన పార్వతి అన్యాయం చేస్తుందనుకోలేదు

పార్వతి పెళ్ళి జరిగి సంవత్సరం గ్రుడున తిరి గిందో లేదో అత్తయ్య బెంగతోనే కన్నుమూసింది దీంతో మావయ్య తారుమారయ్యాడు పార్వతి మీద కోపం రెట్టింపయింది ఎవరైనా పొరపాటున పార్వతివిషయం ఎత్తితే వాళ్ళను తంపేద్దా మన్నంత కోపం ముంచుకొచ్చేది మావయ్య వెన్న లాంటి హృదయం బండరాయిగా మారిపోయింది

*　　　*　　　*

—పార్వతిగురించి యింతగా చెప్పినందుకు ఓ కారణముంది పార్వతంటే నాకు ఒకవిధమైన గౌరవభావం ఉండేది, ఇప్పటివరకూ కాని ఆ గౌరవం కాస్తా ఆమె చేసిన నీచంతో తుడుచుకు పోయింది కోపం పట్టలేక ఏమేమో అనేశాను నన్ను నేనే మరిచిపోయాను ఆమె కథ విన్న తరు వాత అనిపించింది నాలాటి మూర్ఖుడూ, నీచుడూ మరొకడు ఉండడని అంతా అయిపోయిం తర్వాత ఏమనుకుంటే ఏం లాభం ? పార్వతికి ఘోరమైన అపకారం జరిగింది

*　　　*　　　*

ప్రమోషన్‌తో మావూరికి దూరంగా బదిలీ అయ్యాను శ్రీమతితోపాటు ఆవూరెళ్ళాను పనిలో చేరాను మొదటిరోజుల్లో అంతా ఏదో కొత్తనిపించిందిగాని తర్వాత అలవాటయి పోయాను ఎవరూ తెలియని వూళ్ళో, అందునా మా ఆఫీసులో తెలిసిన సుందరం కలిశాడు సుందరం నాకు బల్యమిత్రుడు, సహపాఠి ఎన్నాళ్ళో అయింది ఇద్దరమూ విడిపోయి సుంద రమే నా కొత్తదనాన్ని చాలావరకు పోగొట్టాడు ఇద్దరం ఆఫీ సయింతర్వాత కలిసి తిరుగుతూండే వాళ్ళం

సుందరంగురించి అంతా చాటుగా చెప్పుకునే ఒక కథ ప్రచారంలో వుంది నాకై నేను నోరు విప్పుకుని యిది నిజమా అని అడగలేదు ఆ కథ టూకీగా యిది సుందరం భార్య పురిటికి పుట్టింటికి వెళ్ళిందట ఆమెను పుట్టింటిదగ్గర దిగబెట్టి వచ్చేప్పుడు ఒకమ్మాయిని వెంటబెట్టు కొచ్చాడుట అందరూ ఆశ్చర్యపోయారు ఎవ రామె అని అడిగారు సుందరం కథలాటిది చెప్పాడు ఎవరో అభాగిని ! ఆత్మహత్యకు పూను కుంటే కూడదని నచ్చచెప్పి తీసుకొచ్చాను ఇదంతా అతను కల్పించి చెప్పినదేనని అంటారు వచ్చి నావిడ నిండు గర్భిణితో వచ్చింది వీడింటికి వచ్చింతర్వాత పిల్లవాడు పుట్టాడు ఇంకా ఆ అమ్మా యిని పంపెయ్యకుండా నా దగ్గిరే ఉండిపొమ్మని


డిటెక్టివ్ నవలలు

త్రివర్ణ ముఖచిత్రాలు, కవరు పెటుక రంగులు, క్రౌన్ సైజు, చక్కటి ముద్రణ, గొప్ప సస్పెన్సుతో ఉత్కంఠ కలిగించే తెలుగు డిటెక్టివ్ నవలలకు ప్రతిచోటా ఏజంట్లు కావాలి

ప్రతిపొస్టులుతో ఉచిత బహుమతులు!

GAJENDRA BOOK DISTRIBUTORS,
PO RUDHRAMPUR,
KOTHAGUDIUM COLS,
(Dist KHAMMAM) A P

క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు మమ్ము సంప్రదించండి క్యాలెండరు బొమ్మలను క్యాలెండరు మాన్యు ఫాక్చరర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.

మంచి కమీషనుపై పని చేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను వ్రాయండి

AJANTA ART CALENDER Mfg Co
P B 255 MADRAS—1

శ్రీ బాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మను ష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, విడిపోయినభార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను రూ 2 ఎం ఓ చేయండి. నెలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2 పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను, అరండెల్ పేట, గుంటూరు2

నరము పూర్తి అమ్మకం
కాశ్మీరి శాల్వాలు

అందమైన రంగులలో, ఒకటి రు 6 వంతున అమ్మబడును ఒక ఎలెక్ట్రిక్ హీటర్ ఉచితంగా రెండు శాల్వాలు కొన్న వారికి యివ్వబడును పోస్టేజి రు 1–50 స్టాకు కొద్దిగా వుంది నేడే ఆర్డరు చేయండి



ANGORA FABRICS (A P M)
Kirti Nagar, N Delhi-15

## ఆమ్లా హేర్ ఆయిల్

శుద్ధమైన ఓషధు
లతో తయారై
ప్రతి బిందువు
మీకు చల్లదనం
యిస్తుంది




యాలక్కాయ, లవంగము
తాంబూలములకు
యిప్పుడు అక్కరలేదు.

## రూచి




సుగంధ ద్రవ్య సముదాయము
అన్ని కిరాణాకొట్లలో దొరకును
కిళ్ళీకొట్లలో వాడబడుచున్నది
నానాకాస్మటిక్సు, విజయవాడ-2

పండిత
డి గోపాలాచార్యులవారి

## జీవామృతం

ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17

## RATNAM'S N-OIL


అంగవరములు బలహీనతి చెంది, చిన్న దనతో తిరిగి యధాప్రకారం అయి పూర్ణ సౌఖ్యము ననుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ 10 లు ని సీ 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది ఇంగులో స్పెషల్ రకం అరంటువంటువ నకు రూ 25-0-0 లు

డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904
మలక్ పేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్
శద్ది, హైదాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

**PAKCO** పాక్కో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* కాస్ట్ ఫ్యూయల్, ఇంజన్ పరికరములు



మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :

Grams LAMP
Phone: 22017

**K. S. SHIVJI & CO.** (Estd 1903)
పోస్టుబాక్స్ నెం. 8, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.

## 'అల్లూరి సీతారామరాజు చరిత్ర'

ఆంధ్ర వీరుని అద్భుత జీవితము (సచిత్రము)

వ్రాసినవారు
శ్రీ యర్రమిల్లి నరసింహారావుగారు
వెల రూ. 2-75 న. పై.
పోస్టేజి : రూ 0-91 న. పై.

ప్రతులకు :—
సమాచార పౌరసంబంధములశాఖ, హైద్రాబాద్


# పరాజిత

ఆశ్రయ మిచ్చాడంటే—ఆమె వీడికి బాగా తెలుసనీ, వీడికి పెళ్ళిగాకపూర్వమే ఆమెతో సమ్మంధముందనీ, కట్టుకున్న భార్యకి తెలిస్తే రసాభాస అవుతుందని ఆమెని యిన్నాళ్ళు ఎక్కడో దాచాడనీ ఇప్పుడేమో వాడి ప్రియురాలు బలవంతంచేస్తే యింటికి తీసుకురాక తప్పలేదనీ, పుట్టినవాడ వీడి సుపుత్రుడేననీ—ఇంకా ఎన్నెన్నో ప్రచారంలో ఉన్నాయి అవన్నీ కప్పిపెట్టుకోటానికి ఆమె అభాగిని అంటూ కథ చెబుతున్నాడని అంటారు నేనయివన్నీ నమ్మినా నమ్మకపోయినా, సుందరాన్ని యీ విషయం ఎప్పుడూ అడగలేదు ఇకముందు కూడా అడిగివుండేవాడ్ని కానేమో! కాని—

ఒకరోజు సుందరం భార్య పుట్టింటినుంచి హఠాత్తుగా వచ్చేసింది సుందరం విషయం ఆమెకెవరో చెప్పారుట వచ్చి రావటంతోనే యింట్లో ఉన్నామెని నువ్వెవ్వరవని అడిగిందిట ఆమె చెప్పింది భర్తని అడిగింది వాడూ చెప్పాడు ఆమెకి చెప్పినట్టుగా జరిగిందేదో జరిగింది వెంటనే ఆ అమ్మాయిని పంపెయ్యమని అడిగిందిట ఈ పరిస్థితిలో ఆమెను పంపటం భావ్యం కాదని సమాధానమిచ్చాడుట ఆమె ఏడిచింది ప్రాధేయపడింది సుందరం వినలేదు—సుందరం భార్య వచ్చినావిడ వచ్చినట్టుగానే తిరిగి పుట్టింటికి వెళ్ళిపోయింది'

ఈ విషయాలన్నీ ఆఫీసులో మార్మోగిపోయాయి సుందరం ఆరోజు సెలవుపెట్టాడు. వాడు గనుక ఆఫీసుకొచ్చివుంటే నిలబెట్టి అన్నీ అడిగేసేవాడ్ని నాకు వాడిమీద విపరీతమైన కోపం వచ్చింది పరాయిపిల్లతో కులుకుతూ కట్టుకున్నామెకి అన్యాయం చెయ్యడం, ఆమె కన్నీళ్ళతో పుట్టింటికి పోవడం నాకు సహించరానివైపోయాయి ఇన్నాళ్లూ నాకెందుకు లెమ్మన్నట్టు ఉపేక్షించాను ఇంక లాభంలేదు కోయ్యకక్కుర్తిలా వాడికి నచ్చచెప్పాలి

ఈ నిశ్చయంతోనే వాడింటికి వెళ్లాను తలుపు వేసిఉంది గుమ్మందగ్గర నిలబడి తలుపు తట్టాను. తలుపు తెరుచుకుంది నా కళ్లని నేను నమ్ముకోలేకపోయాను

పార్వతి నా ఎదుట నిలబడింది!

నిశ్చేష్టుడనయ్యాను నోట మాట లేదు అలాగే నిలబడ్డాను నిలువెల్లా కంపించిపోతున్నాను విపరీతమైన కోపం నాలో విజృంభించింది

"నువ్వా?" పార్వతి షాకు తిన్నట్టయింది

"లోపలికి రా బావా!" ఆహ్వానించింది అప్రయత్నంగానే ఆమెని అనుసరించాను లోన ఉయ్యాల్లో పసిపిల్లాడు జాలిగా ఆడుకుంటున్నాడు

"ఈ వూరు ఆఫీసుకి ట్రాన్స్ఫరయ్యావా?" పార్వతి అడిగింది

నన్ను ఆమె పరామర్శించటం బొత్తిగా యిష్టంలేదు నేను వచ్చినపని గుర్తుకొచ్చింది కోపం రెట్టింపయింది పరిసరాలు మర్చిపోయాను

"పార్వతీ!" బిగ్గరగా, కోపంగా అరిచాను.

"నీకిది తగునా ? ఒక పచ్చటి సంసారంలో నిప్పులు పోయటానికి నీచేతు లెట్లాడాయి ? నీ మనసెలా వప్పుకుంది ? ఛీ—నువ్వూ ఒక మనిషివేనా ?

"బా . వా ?"

"ఆ పేరుతో పిలవకు నన్ను అయినవాళ్లందరికీ అన్యాయం చేసింది చాలక, పరాయివాళ్లకి గూడా అన్యాయం చేద్దామనుకుంటున్నావ్ నీవల్లే అత్తయ్య కన్నుమూసింది నీవల్లే మావయ్య మంచం పట్టాడు కళకళలాడే యిల్లు నీవల్ల నాశనమయింది ఇది చాలలేదా నీకు ? నీ భర్తను మోసగించి సుందరాన్ని వల్లోవేసుకున్నావ్ ఈ యింటి యిల్లాల్ని వెళ్లగొట్టించావ్ ఇది నీకు న్యాయమా ?"

ఆమె ఏడిచింది !

"చాలు సైగా యీ ఏడుపొకటి పెద్ద మేడా, చిన్న కారూ, అందమైన భర్త కావాలనుకున్న దానివి, ఎవరేమనుకున్నా లెక్కచెయ్యకుండా ప్రేమించి పెళ్లిచేసుకున్నదానివి—నీకూ యీ విపరీతబుద్ధు లేవిటి ? పాపం విశ్వం ఎంత కుమిలి పోతున్నాడోగదా ! ఏం—అతని ఆస్తిపాస్తులు చేదనిపించాయా ? అతనిమీద మోజు తీరిపోయిందా ? సిగ్గు లేదూ ఇలా ఎందరి కాపురాలు పాడు చేద్దామనుకుంటున్నావ్ ?"

"బావా ! నన్నర్థం చేసుకో బావా !"

"బాగా అర్థమయ్యావ్ ఆత్మహత్య చేసుకోబోయావుటగా అంత కొంప మునిగే సమస్య నీకేముంది ? ఎందుకీ అభూతకల్పన ? ఎందుకీ నటన? ఇలా బ్రతికేదానికంటే దేన్లోనైనా పడి చావరాదూ ! పీడ విరగడైపోతుంది ఛీ" ఆమె ముఖాన్ని చేతుల్లో దాచుకుని కుళ్లి కుళ్లి ఏడిచింది

"వెళ్లిపో తక్షణం వెళ్లిపో తిరిగి నాకు యీ యింటో కనిపిస్తే నేను మనిషిగా, మంచిగా చెప్పలేను నీ తుది ఘడియలు నా చేతుల్లో ఉంటాయి నన్ను రాక్షసుడ్నిగా చూస్తావ్ పార్వతీ—వెళ్లిపో" గట్టిగా అరిచాను వెనుతిరిగాను వెళ్లిపోటానికి

"బావా !" ఆర్తంగా పిలిచింది పార్వతి వంటి శివ కెవ్వుమన్నాడు ఏమీ పట్టించుకోకుండా యింటి కెళ్లిపోయాను

ఇలాంటి పరిస్థితిని నేను కల్లో గూడా వూహించలేకపోయాను

పార్వతి పెళ్లయిందంటే సంతోషించాను ఆమె తనకు తగిన వరుడ్ని ప్రేమించి పెళ్లిచేసుకుందంటే అభినందించాను కాని ఇంత పాడుపని చేస్తుందని అనుకోలేకపోయాను

సుందరం యింట్లో పార్వతి తప్ప మరొకళ్లు ఎవరున్నా నాకింత రోషం పుట్టుకొచ్చేదికాదు ఆమెకు నచ్చచెప్పి, ఇది తగదని హెచ్చరించి వచ్చేసేవాడ్ని కాని—ఆ యింట్లో పార్వతే ప్రత్యక్షమయింది ఎవరివల్ల మా కుటుంబం యావత్తూ [illegible] చెందుతుందో ఆ పార్వతే కనుపించింది ఆమె పీక నులిమేద్దామనుకొని వూరుకున్నాను బ్రతికిపోయింది పార్వతి !

రాత్రంతా కలతనిదురతో గడిపాను రాజ్యం నా స్థితిని గమనించి నన్ను గుచ్చి గుచ్చి ప్రశ్నించింది చెప్పలేదు ఏమని చెప్పగలను ? మా పార్వతి యిలాంటి పాడుపని చేసింది రాజీ అని చెప్పుకోనా ? ఆత్మాభిమానం అందుకు అడ్డుపడింది.—ఏదో సాకుచెప్పి ఆమెని మరిపించాను కాని నా మనసు కేమని చెప్పి వూరడించను ?

ఆ తర్వాతరోజు నాకు తెలిసింది పార్వతి వెళ్లిపోయింది—కాదు—పారిపోయింది

ఇంతటితో పార్వతి కథ మాసిపోతుందనుకున్నాను ఫలానా పార్వతి నాకు చుట్టమని లోకానికి తెలియదు బహుశా సుందరానికూడా నాగురించి చెప్పివుండదు పార్వతి చెపితే, పిచ్చిగా తిరుగుతూన్న సుందరం నన్ను నిగ్గదీసి అడగడా ? ఇదే చాలు నాకు కాని—

—సరిగ్గా మూడురోజుల తర్వాత ఆఫీసు అడ్రసుకి నాకో కవరొచ్చింది ఎవర్ని మరిచిపోవాలని నిశ్చయించుకున్నానో సాక్షాత్తూ ఆ పార్వతే వ్రాసింది జీవితాంతం మరిచిపోలేని బాధని ప్రసాదించింది ఇంతకంటే శిక్ష నాకేమి ఉంటుంది ?

"బావా !

నువ్వు వెళ్లిపొమ్మని కసిరికొట్టావు పోతున్నాను ఇప్పటికే మీకందరికీ చాలా దూరంలో ఉన్నాను వేగంగా పరుగెడుతూన్న రైల్లో ఈ ఉత్తరం వ్రాస్తున్నా పూర్తిగా చదువు బావా ! నన్ను క్షమించినా, క్షమించకపోయినా విచారించను కాని నీలాటి న్యాయమూర్తులను న్యాయం చెప్పమని అర్థిస్తున్నా కాదనకు

మేడలూ, కారూ, అందమైన భర్తతో షికార్లు కావాలన్నాను అందికే నిన్ను కాదన్నాను కాని సుఖం మేడలూ మిద్దెల్లో లేదు బావా ! నిజం

అయినవాళ్లందరి మనసులూ కష్టపెట్టి విశ్వాన్ని చేసుకున్నాను కొన్నాళ్లు ఏహో మధుర స్వప్నాల్లో ఆడుకున్నాను మనవాళ్లందర్నీ మరిచిపోయాను విశ్వం నా ఆదర్శానికి అభినందించాడు ఏవిటో పొగిడేశాడు పొంగిపోయాను గర్వించాను గూడా ! బావా ! ఎండమావి మన కెప్పుడూ మభ్యపరుస్తూనే ఉంటుంది ఇది నా పట్ల నిజమయింది పెళ్లయిన సంవత్సరం ఏం సుఖమనుభవించానో గాని— అక్కడ్నుంచి యమయాతన మొదలైంది


ఆయనకు క్లబ్బు లెక్కువయ్యాయి రాత్రిళ్లు బాగా ఆలస్యంగా యింటి కొచ్చేవాడు చీటికి మాటికి విసుక్కునేవాడు ఆయన వెంట వంది మాగధుల్లాగా ఎప్పుడూ పదిమంది నేస్తాలుండే వాళ్లు తాగుడు నేర్చుకొన్నాడు సభ్యత మరిచి పోయాడు సహించాను ఇదంతా నా బలహీనతగా తీసుకున్నారు

ఎవరో అమ్మాయిని వెంటబెట్టుకొచ్చాడు మిత్రురాలేమోనని సరిపెట్టుకున్నాను వెలరోజైనా ఆవిడ కదలలేదు ఎవరని అడిగాను నీకు అనవసర మన్నాడు ఆమెతో విలాసంగా తిరిగేవాడు నవ్వుతూ, ఆమెతో పరాచికాలాడుతూ నన్ను ఏడిపించాడు ఇది సహించలేక పోయాను ధైర్యం చేసి అడిగాను—ఆమెను పంపెయ్యండని ఆయన కోపంగా నావైపు చూచి అన్నాడు, "నీకు ఏం లోటుచేస్తున్నాను కూడూ, గుడ్డా యిస్తూ


తెలుగు పత్రికలన్నింటిలోనూ 'ఆంధ్ర సచిత్రవారపత్రిక' సర్క్యులేషన్

అత్యధికమైనది

ఉచితము



మాభాల్ కళాతైలం నం. 555 క్రమంతప్పకుండ వాడితే మీతల వెంట్రుకలు నల్లబడి దట్టంగా పెరుగును బట్టతలరానీయక మీ వెంట్రుకలను అందముగాను, నల్లగాను పెంచును అదిమెదడునకు, కండ్లకు చల్లదనం కలిగించును వెల రు 2-50, పోస్టేజీ రు 1-50 3 బుడ్లు పూర్తి కోర్సు రు 7 లు ఈ మాటను వ్యాప్తిపరచేందుకు అందం, మన్నిక గల ఒక బొమ్మగడియారం, ఒక రోల్డుగోల్డు ఉంగరం ఒకసీసాతోను, 3 సీసాలతో 4 వాచీలు, 4 ఉంగరములున్నూ ఉచితంగా ఇస్తాం మీ అడ్రసు ఇంగ్లీషులో విడిఅక్షరములలో వ్రాయండి

SANYASI PHARMACY (A P W)
Faridabad (Near Delhi)




సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి ఆరోగ్యమును సంతాన యోగమునుగ చేయును అన్నిచోట్ల దొరకును. వెల 2-8-0

కృష్ణా లేబరేటరీ బెజవాడ



సుఖజీవిత సేవ

భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిగుల సాటిలేని కీర్తి ఒక తార్కాణము

"మేల్ మాయిల్ మందు"


ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ మాత్ర, లేహ్యము

డా॥ కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్ (P O.) (N A Dt) S India



# రెక్స్ జెల్లీ




## కంటికింపైనది··మంచిరుచియైనది·చాలామంచిది!

ఇదిగో పళ్లరుచిగల ఫలహారము, దీనిని తయారుచేయుట ఎంతో సులభం రెక్స్ జెల్లీ క్రిస్టల్సును వేడి నీటిలో కరిగించండి తరువాత 1 పైంటు (20 ఔన్సులు) అగుటకు కావలసినంత చన్నీళ్లు కలపండి దానిని ఒక అచ్చులోపోసి జెల్లీ గట్టిపడువరకూ మంచు గడ్డ మీద వుంచండి

అది సులువుగా జీర్ణమయ్యే పుష్టికరమైన ప్రీతి యగు ఇంటి ఫలహారము, కోలుకుంటున్న రోగులకు కూడా దివ్యమైనది

రెక్స్ జెల్లీ క్రిస్టల్స్ 6 రుచులలో లభించుచున్నవి: రాస్ బెర్రీ, స్ట్రాబెర్రీ, లెమన్, పైనాపిల్, ఆరెంజ్, చెర్రీ.




కార్న్ ప్రాడక్ట్స్ కో., (ఇండియా) ప్రయివేట్ లి.,

దక్షిన భారతదేశంలో ఏజెంట్లు ప్యారి అండ్ కంపెనీ, లిమిటెడ్


# పరాజిత

న్నాను చాలదూ ? నా స్వేచ్ఛకు అడ్డురాకు ఇది హెచ్చరిక" అని

కథ అర్థమయింది నేను కూడా, గుడ్డి నమ్మకంతో మేనా విశ్వాన్ని చేసుకుంది ? అలా అనుకుంటే యింటిపట్టునే ఉండేదాన్నిగదా ! నా పరిస్థితి రోజురోజుకూ అధ్వాన్నంగా తయారయింది కుక్క కన్న హీనంగా చూచేవాడు వాళ్లిద్దరికీ సేవలు గూడా చేయాల్సి వచ్చేది

ఒకనాడు ఆయనతో నా పరిస్థితంతా విన్నవించుకున్నాను నాకు అన్యాయం చేయవద్దని కాళ్ళు పట్టుకు బ్రతిమిలాడాను ఆయన మనసు కరగలేదు నీకు యిక్కడ యిష్టంలేకపోతే వెళ్లిపోవచ్చన్నాడు ఎక్కడకు వెళ్ళేది చెప్పు బావా ? అమ్మ కన్నుమూసింది నాన్న నామీద కత్తిగట్టారు ఎవరింక నాకు ఆధారం అదే అడిగాను 'నాకు తెలియదు—నువ్వు యివన్నీ సహిస్తే వుండు, లేకపోతే పొమ్మన్నాడు

ఆ యింటినుంచి—కాదు—నరకం నుంచి బయట కొచ్చాను ప్రాణం తీసుకోవాలని నిశ్చయించుకున్నాను నిండు చూలాలిని నాలోని ప్రాణి ఆక్రోశించింది అయినా తెగించాను గోదావరివైపు బయల్దేరాను అక్కడే నన్ను నా ప్రయత్నంనుంచి ఆపేశారు సుందరం

సుందరం సహృదయులు నా కథ విని కన్నీరు విడిచారు కరిగిపోయాను ఆయనవెంట వచ్చేశాను ఇందుకు ఆయన నాపట్ల ప్రదర్శించిన ఆత్మీయత కారణం కావచ్చు

కాని లోకం సహించలేకపోయింది మామధ్య కథలల్లింది లోకం నోరుమూయటం తేలిక కాదు ఎవరేమనుకున్నా నన్ను కాదన్నట్టు ఉపేక్షించాను బాబు పుట్టాడు

సుందరం భార్య, చివరికి నువ్వూ నన్ను నమ్మలేక పోయారు లోకంతో నాకు పనిలేదు కాని మీరూ అపార్థం చేసుకున్నారు భరించలేను నావల్ల ఇప్పటికే సుందరం తల బొప్పికట్టింది ఒక అభాగ్యురాలి గురించి ఆయన బాధపడడం గూడా నాకు నచ్చలేదు నువ్వూ అన్నావ్—ఇలా బ్రతికేదానికంటె చావరాదాని మంచిమాట అన్నావ్ బావా !

జీవితంలో ఓడిపోయిన నేను చావటం, చావకపోడం అప్రస్తుతం కాని మీ కందరికీ చాలా దూరంగా పోవాలని నిశ్చయించుకున్నాను తిరిగి యీ జన్మలో కనుపించనని హామీ యిస్తున్నాను

బాబుని సుందరం చూస్తారు నాకా నమ్మకముంది నామీద నీకున్న కోపాన్ని బాబుపరం చెయ్యకు పసివాడు — వాడ్ని మనిషిగా చెయ్యాల్సిన బాధ్యత నువ్వూ పంచుకుంటే సంతోషిస్తాను

నా కథ విన్నావ్ న్యాయాన్యాయాల నిర్ణయం నీముందుంచుతాను నే చేసింది నేరమా ? కాదని నీ కనిపిస్తే, నాకోసం ఒక్క కన్నీటిబొట్టు ఖర్చుపెట్టు సెలవు ——పార్వతి

ఉత్తరం చదివి పసివాడులా ప్రకుంగిపోయేలా ఏడ్చాను ★